అమృత్‌భారత్ రైలుకు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే, ఉమ్మడి నాయకులు

విశాలాంధ్ర-పార్వతీపురం : కూటమి ప్రభుత్వ హయాంలో పార్వతీపురం రైల్వే స్టేషన్‌ను ఒక అద్భుతమైన స్టేషన్‌గా తీర్చిదిద్దుతామని స్థానిక శాసనసభ్యులు బోనెల విజయచంద్ర తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతులమీదుగా ఒడిశాలో ప్రారంభించిన అమృత్‌భారత్ స్పెషల్ శనివారం సాయంత్రం పార్వతీపురం రైల్వే స్టేషన్‌కు చేరుకుంది. ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆధ్వర్యంలో ఉమ్మడి పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. రవాణా శాఖ డైరక్టర్ డి.శ్రీనివాసరావు, ఏడీఆర్ఎం శాంతారామ్‌తో కలిసి శాసనసభ్యులు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అమృత్‌భారత్ స్పెషల్ రైలుని పార్వతీపురంలో స్వాగతం పలకడం ఆనందంగా ఉందన్నారు. గతేడాది ఇదే సమయంలో వందేభారత్ రైలును స్టేషన్‌లో ఆహ్వానం పలికామని, ఈ ఏడాది అమృత్‌భారత్ రైలును రప్పించడం జరిగిందన్నారు. ఈ స్టేషన్‌కు రప్పించాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రిని కోరిన వెంటనే స్పందించి, కేంద్ర మంత్రితో మాట్లాడి రైలుని రప్పించడం జరిగిందని గుర్తు చేశారు. ఇది కేవలం కూటమి ప్రభుత్వం వలన సాధ్యమైందన్న ఆయన పార్వతీపురం నుంచి హైదరాబాద్, తిరుపతికి రైళ్ల వెళ్లాలానేది తన కోరికని అన్నారు. ఆ అవకాశం ఉందని, ఇన్ఫ్రాస్ట్రక్చర్ గురించి చైర్మన్‌కు అందజేయడం జరిగిందని, పేర్కొన్నారు. త్వరలో కచ్చితంగా పార్వతీపురం రైల్వేస్టేషన్‌ను ఒక అద్భుతమైన స్టేషన్‌గా మారబోతుందని భరోసా ఇచ్చారు. త్వరలో ఈ స్టేషనుకు ఒక ఎస్కలేటర్, లిఫ్టులు, ఫ్లైఓవర్ బ్రిడ్జి రాబోతున్నాయని, అంతేకాకుండా పార్వతీపురం పైనుంచి వెళ్లే ప్రతి రైలును జిల్లా ప్రజలు వినియోగించుకునేలా చేయడం నా బాధ్యత అని స్పష్టం చేశారు. గతంలో బొగ్గు, డీజిల్ ఇంజన్లు ఉండేవని, ప్రస్తుతం వాటితో పని లేకుండా నడిచే రైళ్లు ఈ పదేళ్లలో వచ్చాయని, ఇది కేవలం ఎన్డిఏ ప్రభుత్వంలోని నరేంద్ర మోదీ వలన అయిందని వివరించారు. త్వరలో బుల్లెట్ ట్రైనులు కూడా ఈ కేంద్ర ప్రభుత్వ హయాంలో రాబోతున్నాయని అన్నారు. రవాణా శాఖ డైరక్టర్ డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ జిల్లాకు కొత్తగా అమృత్ భారత్ రైలు రావడం నూతన శోభ వచ్చినట్లయిందని తెలిపారు. ఈసమావేశంలో ఏడీఆర్ఎం శాంతారామ్ మాట్లాడుతూ బ్రహ్మపూర్ నుంచి ఉద్నాకు రైలును పార్వతీపురంలో ఆహ్వానించుకోవడం జరిగిందని, ఇది శుభదాయకమని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, టీడీపీ బీజేపీ జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అమ్మవారికి సారె అందజేత

విశాలాంధ్ర-మోతుగూడెం : పొల్లూరు గ్రామంలో ఉన్నటువంటి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం లొ దసరా నవరాత్రి ఉత్సవాలు ఆలయ కమిటీ వారు ఘనంగా నిర్వహిస్తున్నారు. దసరా నవరాత్రుల సందర్భంగా ఆదివారం పొల్లూరు గ్రామస్తులు అయిన చవ్వాకుల రమేష్, రమాదేవి దంపతులు అమ్మవారికి సారి ఇచ్చారు. ఉదయాన్నే అమ్మవారికి సారి సిద్ధం చేసి గ్రామంలో ఉన్న మహిళలు అందరూ ఒక దగ్గరికి చేరుకొని చవ్వాకుల రమేష్ ఇంటి నుండి దుర్గమ్మ నామం జపిస్తూ జై దుర్గా జై జై దుర్గ అంటూ అమ్మవారు సారిని గ్రామస్తులందరూ తీసుకుని వచ్చి శ్రీ దుర్గ మల్లేశ్వర స్వామి దేవస్థాన అర్చకులు అయినవిల్లి కుమారస్వామి శర్మ కు అందజేశారు. ఈ యొక్క సారిని అర్చక దంపతులు అందుకుని అమ్మవారికి సమర్పించి, అమ్మవారికి అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా గుర్రం జాషువా జయంతి

విశాలాంధ్ర-బెలగాం : స్నేహకళాసాహితి ఆధ్వర్యంలో కవికోకిల గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఆదివారం సినీగేయ రచయిత తుంబలి శివాజీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో చుక్క పారినాయుడు జాషువా కవిత్వంలో మాధుర్యాన్ని, అంతస్సూత్రాలను వివరించారు. దేశగతిని తన కవిత్వంలో భిన్నంగా కవితీకరించారని అన్నారు. తాను వివక్షతకు గురైన చోటే సత్కారాలు పొందిన కవి చక్రవర్తిగా నిలిచారని అన్నారు. ఈకార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో గంటేడ గౌరునాయుడు, డాక్టర్ డి. వెంకటరావు, బెలగాం భీమేశ్వరరావు, పి.అప్పారావు, పక్కి రవీంద్రనాథ్, స్వామి నాయుడు, తేజోమూర్తుల ప్రకాశరావు, సత్యనారాయణ, వి.శేషగిరి, గాయిత్రినాయుడు, రోహిణీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయంపై మాజీ ఎమ్మెల్యే జయరాజ్ హర్షం

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : ప్రస్తుత కూటమి ప్రభుత్వంతీసుకున్న నిర్ణయం పై ఒకప్పటి నాగూరు నియోజకవర్గంమాజీ ఎమ్మెల్యే గిరిజన జేఏసీ చైర్మన్ నిమ్మక జయరాజ్ హర్షం వ్యక్తం చేశారు. తన స్వగృహంలోఆదివారం విలేకరులతో మాట్లాడుతూ చాలా కాలం నుంచి ఎదురుచూస్తున్న మాజీ ఎమ్మెల్యేల పింఛను పెంపుదల విషయంలోప్రస్తుత స్పీకర్ అయ్యన్నపాత్రుడు శాసనసభ సదుపాయాల కమిటీ సిఫార్సుకు అనుమతి ఆమోదం తెలుపుటలో పూర్తి చొరవ చూపడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు అందుకే స్పీకర్ అయ్యన్నపాత్రుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.

ఎస్వీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భగత్ సింగ్ జయంతి

విశాలాంధ్ర-పార్వతీపురం : స్థానిక శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఆదివారం భగత్ సింగ్ జయంతి సందర్భంగా పట్టణంలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు తెలిపారు. ఆయన సేవలను కొనియాడారు. 23 ఏళ్ల వయసులో భారత స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో ఆయన సాధించిన ఘనత మరువలేనిది అన్నారు. ఈకార్యక్రమంలో ఎన్‌సిసి కెప్టెన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ ఐటిఐ విద్యార్థులు

విశాలాంధ్ర-సీతంపేట : జులై 2025లో జరిగిన అల్ ఇండియా ట్రేడ్ టెస్ట్ పరీక్షలలో ప్రభుత్వ ఐటిఐ, సీతంపేట, పార్వతీపురం మన్యం జిల్లా విద్యార్థులు ఒక సంవత్సరం కోర్సులో తంబర ఝాన్సీ లక్ష్మీబాయ్ కంప్యూటర్ ఆపరేటర్ ప్రోగ్రామ్మింగ్ (కోపా) ట్రేడ్ హాల్ టికెట్ నంబర్ 240828001503కు 600గాను 600 మార్కులు సాధించి అల్ ఇండియా లెవెల్‌లో బాలికల విభాగంలో ప్రధమ ర్యాంక్ మరియు సవర రవీంద్ర, డ్రెస్ మేకింగ్ ట్రేడ్ హాల్ టికెట్ నంబర్ 240828008029కు 600 మార్కులుగాను 580 మార్కులతో బాలుర విభాగంలో రెండవ ర్యాంక్ సాధించారు. వీరితోపాటు రెండు సంవత్సర కోర్సులలో మూటక లావణ్య, ఎలక్ట్రీషియన్ ట్రేడ్ హాల్ టికెట్ నంబర్. 23082804769 నకు 1200కు గాను 1193, సవర చరణ్, మెకానిక్ మోటార్ వెహికల్ ట్రేడ్ హాల్ టికెట్ నంబర్. 2308080016823 నకు 1200కు గాను 1192 అత్యధిక మార్కులతో మరియు వివిధ ట్రేడ్ లలో 600 మార్కులకు 599, 598, 597, 596 అత్యధికమార్కులు సాధించిన పలువురు విద్యార్థులను ప్రిన్సిపాల్ మూటక గోపాలకృష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది వారికి అభినందనలు తెలిపారు.

పిజిఆర్ఎస్ అర్జీల వివరాలు మీకోసం వెబ్‌సైట్‌లో నమోదు చేయవచ్చు

కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో అర్జీల వివరాలు మీకోసం వెబ్ సైట్ లో నమోదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సమర్పించిన అర్జీల స్థాయిని 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతిరోజూ ప్రజల నుంచి వినతులు స్వీకరించుటకు సెల్లార్ లో ప్రత్యేకంగా సెల్ ను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. అర్జీదారులు Meekosam.ap.gov.in వెబ్సైట్‌లో అర్జీలు నమోదు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, దానికి సంబంధించి సమాచారం తెలుసుకొనుటకు 1100కు నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు.

తూర్పు ముఠా గుండెల నిండా... కోటకొండ దుర్గమ్మ

- ఏటా సంబరంగా దసరా పూజలు - గిరిశిఖరంపై వెలసిన దుర్గమ్మ
- కోరిన కోర్కెలు తీర్చే దేవతగా పేరుగాంచిన కోటకొండ దుర్గమ్మ
- దాతల సహాయంతో దశలవారీగా అభివృద్ధి

విశాలాంధ్ర-కురుపాం : మండలంలోని తూర్పు ముఠా జి.శివడ పంచాయతీ కోటకొండ గిరిశిఖరంపై వెలసిన దుర్గమ్మ గిరిజన ప్రాంతాల్లో ప్రజలు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారుగా విరాజిల్లుతుంది. ప్రతి ఏటా దశరా నవరాత్రి పూజలు నిర్వహిస్తారు. కురుపాం, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస, బత్తిలి, భామిని మండలాల్లో నుంచి వందలాదిగా భక్తులు వ్యయప్రయాసలు పడి గిరిశిఖరానికి చేరంకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకోవటం ఆనవాయితీగా వస్తోంది. జి.శివడ గ్రామస్తులు ఏటా భక్తులకు ఆదివారం, మంగళవారం అన్నప్రసాద వితరణ కూడా దశరా నెలలో ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. కోటకొండ రహదారి నిర్మాణం పూర్తి చేసిన కాంట్రాక్టర్ దుర్గమ్మ మహిమ గుర్తించి ఆలయ నిర్మాణంకు కొంత నిధులు ఇవ్వగా జి.శివడ ప్రజలు చందాలు పోగుచేసి శ్రమదానంతో చిన్న ఆలయం నిర్మించారు. దాతలు స్పందించి కోటకొండ దుర్గా ఆలయం నిర్మాణం, అభివృద్ధి చేయాలని అక్కడ ప్రజలు కోరుతున్నారు.

రక్త దానం అంటే ప్రాణదానమే

ప్రముఖ వైద్యులు పెంట శ్రీనివాసరావు

విశాలాంధ్ర-సాలూరు : రక్తదానం చేయడం అంటే ఒక మనిషికి ప్రాణదానం చేయడమేనని ప్రముఖ వైద్యులు పెంట శ్రీనివాసరావు, పట్టణ ఎస్ఐ అనిల్ అన్నారు.స్వతంత్ర సమరయోధులు భగత్‌సింగ్ జయంతి సందర్భంగా మీకై మేము వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని స్థానిక సీతారామ కళ్యాణ మండపంలోని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ శిబిరాన్ని ప్రముఖ వైద్యులు పెంట శ్రీనివాసరావు, పట్టణ ఎస్ఐ అనిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చన్నారు.రక్తదానం చేయటానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.సంస్థ అధ్యక్షుడు ఇప్పిలి దిలీప్‌కుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో 35 మందికి పైగా యువకులు రక్తాన్ని స్వచ్ఛందంగా దానం చేశారు.వీరికి నవోదయా సేవా సమితి ప్రతినిధులు సహకరించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇప్పిలి దిలీప్ మాట్లాడుతూ రక్తదాన శిబిర నిర్వహణకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.సేకరించిన రక్తం ఎంతో మంది ప్రాణాలను కాపాడుతుందన్నారు. గర్భిణీలకు, తలసేమియా, వివిధ ప్రమాదాలలో గాయపడిన వారికి జీవం పోస్తుందన్నారు. యువతీ యువకులలో రక్తదానం చేస్తే బలహీనంగా అవుతామన్న అపోహ ఉందని దానిని విడనాడాలన్నారు. రక్తదానం చేయడ వలన ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. సేకరించిన రక్తాన్ని విజయనగరంలో ఉన్న ఎన్‌వివిఎన్ బ్లడ్ బ్యాంక్ వారికి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గౌడు ఈశ్వరరావు, పంచాది శ్రీనివాసరావు, వంక మనోజ్, పసుమర్తి నరేష్, అక్కేన సన్యాసి రావు, గులిపల్లి రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ నూతన సంఘం ఎన్నిక

విశాలాంధ్ర-కురుపాం : రాష్ట్ర ప్రభుత్వ పెన్సనర్ల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం స్థానిక పెన్సనర్ల భవనంలో మన్యం జిల్లా పెన్సనర్ల సంఘం అధ్యక్షుడు ఎన్నికల అధికారి గా గంటా జగన్నాథం వ్యవహరించి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత కమిటీ మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది ఎన్నిక కాబడింది. అధ్యక్షులు టి.పాండురంగ, సహచర అధ్యక్షులు జి.దాలినాయుడు, ప్రధాన కార్యదర్శి టి.వి.ఎస్.ఎస్. సోమయాజులు, కోశాధికారి జామి రామకృష్ణారావు, ఉపాధ్యక్షులు-5 గురు, సంయుక్త కార్యదర్శులు-5 గురు, కార్యనిర్వాహక కార్యదర్శి-2, కార్యవర్గ సభ్యులు-10, గౌరవాధ్యక్షులు 10 గౌరవ సలహాదారులు అంతా కలిపి సంఘ కార్యవర్గ సభ్యులు 28మందిని ఏకగ్రీవంగా ఆమోదించింది ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని మిగిలిన పెన్సనర్‌లు శుభాకాంక్షలు తెలియజేశారు.

సకాలంలో 108 రాక రోగుల ఇక్కట్లు!

విశాలాంధ్ర-పెదబయలు : 108 వాహనాలు అందుబాటులో లేక ఆసుపత్రికి వచ్చిన రోగులు పడుగాపులు కావాల్సిన పరిస్థితి వస్తుందని పెదబయలు ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ఉన్న 108 వాహనాలను తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న అంబులెన్సును మరమ్మత్తులు చేయించి అందుబాటులోకి తీసుకురావాలని గోమంగి మండల సాధన సమితి నాయకులు కొమ్మ అనంత పద్మనాభం గంపరాయి ధనుంజయ్ కూడా రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు ఆదివారం స్థానిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో మారుమూల గోమాంగి పంచాయతీలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చుట్టుపక్కల ఉన్న 17 పంచాయతీలు ప్రజలు సుమారుగా 45 వేల జనాభా కలిగిన ఉన్నారని ఈ గ్రామాల ప్రజలు అనేకమంది రోగులు వైద్యం నిమిత్తం గోమంగి ఆసుపత్రిలోనే వస్తుంటారని అదే సందర్భంగా 27వ తేదీ శనివారం సాయంత్రం ఐదు ఆరు గంటల మధ్య అకస్మాత్తుగా కాలుజారి గోమంగి మినీ గురుకులంలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు పడిపోవడంతో కాలు విరిగిందని. గోమంగి ఆస్పత్రిలో ఉన్న అంబులెన్స్ మరమ్మత్తులు గురికావటంతో పాడేరు ఆసుపత్రిలో రిఫరల్ చేయవలసి ఉండగా 108 అంబులెన్స్‌కి సాయంత్రం ఆరు గంటలకు ఫోన్ చేస్తే రాత్రి 10 గంటలకు గోమంగి వచ్చిందని, అన్నారు 108 రావడం ఇంత ఆలస్యమైతే అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాల పోతే ఎవరిది బాధ్యత అని మండిపడ్డారు గోమంగి నుంచి పెదబయలు, పాడేరు, మంచంగిపుట్, ఎటువైపు వెళ్లాలన్న సుమారు 50 నుండి 70 కిలోమీటర్లు దూరం వస్తుందని, అందుబాటులో ఎటువంటి వాహనాలు లేకపోవడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పడిగాపులు కావలసిన పరిస్థితి నెలకొందని అన్నారు. పెదబయలు ముంచంగిపుట్టు 108 వాహనాలను అందుబాటులోకి తీసుకొని వచ్చి గోమంగి అంబులెన్స్ తక్షణమే మరమ్మతులుచేసి ఆసుపత్రి వద్ద అందుబాటులో ఉంచాలని గోమంగి మండల సాధన సమితి నాయకులు కొమ్మ అనంత పద్మనాభం, కే బాలరాజు కే మహేష్, జి ధనుంజయ్, సిహెచ్ రవి తదితరులకు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

చెరువులో దిగి గిరి యువకుడు మృతి

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : చెరువులో దిగి కలువ పూలు సేకరణకు వెళ్లి తిరిగిరాని లోకానికి చేరిన గిరి యువకుడి విషాదకర సంఘటన. దీనికి సంబంధించి వివరాలు. అరమ పంచాయతీ దుంబ్రివలస గ్రామానికి చెందిన పాంగి సంజీవరావు (21) అనే గిరిజన యువకుడు గ్రామానికి సమీపంలోని నందివలస చెరువులో కలువ పూలు సేకరణకు వెళ్ళీ ఊబిలో ఇరుక్కుపోయి ఊపిరాడక మృతి చెందారు. మృతుడు రాక ఆలస్యం కావడంతో బాధిత కుటుంబీకులు, గ్రామస్థులు పరిసరా ప్రాంతంలో గాలింపుకు చేయగా చెరువు బయట మృతుడి దుస్తులు ఉన్నాయి. దీన్ని గమనించిన బాధిత కుటుంబీకులు, గ్రామస్థులు యువకులతో చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. మృతుడు చెరువులోని ఊబిలో చిక్కుకుని మృతి చెంది ఉండడంతో గాలింపు చర్యలు చేపట్టి యువకుడి మృతదేహాన్ని బయటకు తీశారు. రోధనల నడుమ మృతుడి ఇంటికి మృతదేహాన్ని మోసుకుంటూ చేర్చారు. చేతికంది వచ్చిన కుమారుడు మృతితో బాధిత కుటుంబీకులు జీర్ణించు కోలేకపోతున్నారు. యువకుడి మృతితో దుంబ్రివలస, పరిసరా ప్రాంత గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకుంది.

ఆటో డ్రైవర్లపై ఆర్‌టీఓ, పోలీసుల వేధింపులు ఆపాలి

విశాలాంధ్ర-హుకుంపేట : మండలంలోని బాకూరులో ఆటో డ్రైవర్ యూనియన్ ప్రెసిడెంట్ గెమ్మెలి బాలన్న ఆధ్వర్యంలో ఘనంగా పండగ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పేరుతో మహిళలకు ఉచిత ఆర్‌టీసీ సౌకర్యం కల్పించడంతో ఆటో డ్రైవర్‌ల జీవితం అగమ్యగోచరంగా మారిందని ఆయన ఆవేదన చెందారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్‌లకు సంవత్సరానికి వాహనమిత్ర కింద 30 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేస్తారు. ఆర్‌టీఓ, పోలీస్‌ల వేధింపులు, ఫైన్‌లు ఆపాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతం లో తారు రోడ్లు మంజూరు చేయాలని,రోడ్లు బాగలేక ఆటోల ను మాటిమాటికి రిపేర్లు వస్తున్నాడంతో పలు అవ స్థలు పడుతున్నా మని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు

ఏపీ గిరిజన సమాఖ్య ఘన నివాళి

విశాలాంధ్ర-పాడేరు : భగత్ సింగ్ జయంతి సందర్భంగా పాడేరు పట్టణంలో భగత్ సింగ్ చిత్రపటానికి ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ,మూల్ నివాసి సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్ల వై కుమార్ లు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 28న పంజాబ్‌లోని బంగాలో (ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉంది) జన్మించారు. అతను స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబం నుండి వచ్చారు.అతని తండ్రి కిషన్ సింగ్, మామ అజీత్ సింగ్ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు,యుక్త వయసులోనే అతను యూరోపియన్ విప్లవాత్మక ఉద్యమాల గురించి చదివి, సోషలిజం వైపు ఆకర్షితులయ్యారు.

విప్లవాత్మక కార్యకలాపాలు హెచ్.ఆర్.ఏ.ఎస్.: అతను హిందూస్తాన్ రిపబ్లికన్ అసోసియేషన్ (హెచ్.ఆర్.ఏ.ఎస్.)లో చేరి, నాయకుల్లో ఒకడిగా ఎదగారన్నారు.కేంద్ర శాసనసభపై బాంబు దాడి 1929లో, హాని కలిగించే ఉద్దేశం లేకుండా, అణచివేత చట్టాలను నిరసిస్తూ కేంద్ర శాసనసభపై బాంబు దాడి చేశారు. 1931 మార్చి 23న, భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ లను బ్రిటిష్ ప్రభుత్వం ఉరితీసిందన్నారు.భగత్ సింగ్ తన ధైర్యమైన పోరాటం, దేశం కోసం చేసిన త్యాగాల కారణంగా భారతదేశంలో ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడుగా, అమరవీరుడిగా గౌరవించబడ్డారన్నారు. అతను దేశం కోసం మరణించినందున "షహీద్ భగత్ సింగ్" అని పిలుస్తారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ బన్నీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్ డా.వంపూరి గంగులయ్యకి ఘన సన్మానం

విశాలాంధ్ర-జీకే వీధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మక అకాడమీ చైర్మన్ డా.వంపూరి గంగులయ్యకి గూడెం కొత్తవీధి మండల జనసేన పార్టీ నాయకులు, పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో ఆయనని మర్యాద పూర్వకంగా కలిసి దుస్సాలువాలతో సన్మానించి అభినందనలు తెలపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి మాట్లాడుతూ అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గంలో మొదటి నుంచి జనసేన పార్టీని బలోపేతం చేస్తూ పంచాయతీ, మండలం, జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటుచేసి పార్టీని ముందుకు నడిపిస్తున్నారని ఆయన అన్నారు. ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో ఏదైతే జానపద కళాలకు సంబంధింత పండగా దినాలు జరుపుకునే సంప్రదాయాలకు గుర్తించి ఆయనకు జానపద కళాలు సృజనాత్మక అకాడమీ చైర్మన్‌గా పదవి అప్పగించినందుకు సిఎం చంద్రబాబునాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు ఆయన తెలిపారు. ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో సంస్కృతి సంప్రదాయాలు ఆట పాటలు గుర్తించి ముందుకు కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీరవెంకట్, జర్రెల పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు చిక్కుడు అశోక్, వనపల ఈశ్వరరావు, పరమేష్, రఘువంశి, సంకాడ జనసేన పార్టీ పంచాయతీ అధ్యక్షులు యు.ఈశ్వరరావు, శ్రీను, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

వంతల చైతన్య సేవలను గుర్తించి ఘన సన్మానం

విశాలాంధ్ర-జి.మాడుగుల : మొదకొండమ్మ ఆడిటోరియం పాండు కరాటే అకాడమీ ఇంటర్నేషనల్ కోఫుకాన్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో జి.మాడుగుల మండలం వంజరి పంచాయతీ గొప్పులపాలెం గ్రామానికి చెందిన వంతల చైతన్యకు కరాటే అసోసియేషన్ ద్వారా అతను సేవలను గుర్తించి సన్మానం చెయ్యడం జరిగిందని పాండు కరాటే అకాడమీ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్, ఎగ్జామినర్ బాకూరు పాండురాజు తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు చెడు వ్యసనలు వైపు వెళ్లకుండా చదువు తో పటుగా సమాజంలో నైతిక విలువలు కాపాడుకుంటూ మానసిక ఉల్లాసంగా ఉండటానికి మహిళలు ఆత్మ ధైర్యం పెంపొందించడానికిఆరోగ్యం తో పటుగా ఆత్మ రక్షణకు కరాటే విద్యా ఉపయోగ పడుతుంది అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే ఇన్ స్ట్రక్టర్స్ : సురేష్, అప్పన్న, సూర్యప్రకాష్, స్టాలిన్, కామేష్, వెంకట్, బాబురావు, కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

40 ఏళ్ల నిరీక్షణకు తెర

- సుంద్రుపుట్టు కాలువలకు మహార్దశ - సి.సి. రోడ్లు పునర్నిర్మాణం
- సర్పంచ్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

విశాలాంధ్ర-పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు పట్టణం సుంద్రుపుట్టు గ్రామంలో 40 ఏళ్లుగా కాలువలు మూసుకో పోయి రోడ్లపై వరుసపు నీళ్ల సైతం ప్రవహించడం ఆయా ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురైన పరిస్థితి లేకపోలేదు. కాలువల సమస్య నేటికీ తెరపడింది అనడంలో సందేహం లేదు నేతలు మారిన ప్రజల తలరాతలు మారలేదని గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్న తరుణంలో నేటి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామస్థాయిలో సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ లకు ప్రత్యేక శ్రద్ధ వహించి పంచాయతీలకు నిధులు కేటాయించడంతో గ్రామస్థాయిలో సిసి రోడ్లు కాలువలు నిర్మాణాలు ఊపందుకున్నాయి.ఈ క్రమంలో పాడేరు పట్టణంలో సుంద్రుపుట్టు గ్రామంలో ఏళ్ల తరబడి పాలకులకు అధికారులకు విన్నవించుకున్న నేటి వరకు కాలవలు నిర్మించలేదు ఇప్పుదున్న ప్రభుత్వం పంచాయతీలకు నిధులు కేటాయించడంతో పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్ట గుళ్ళి ఉషారాణి చొరవతో సుంద్రుపుట్టు గ్రామంలో కాలవలు నిర్మించడంతో గ్రామ ప్రజల ఆనంద వ్యక్తం చేస్తున్నారు. మరమ్మత్తుల గురైన సి.సి. రోడ్లు నుంచి సుంద్రుపుట్టు వీధిలో కొత్త సిసి రోడ్డుకు గ్రాంట్లు మంజూరు చేసి తక్షణమే సి.సి. రోడ్లు నిర్మించడం మాకు చాలా ఆనందంగా ఉందని గ్రామ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు ఎన్నో ఏళ్లగా పాడేరు పట్టణంలో మంచినీళ్లు అందిస్తూ ప్రజల మన్నాలను పొందుతున్నారు. ఈ తరుణంలోని పట్టణంలో వివిధ ప్రాంతాల్లో కాలువలు సిసి రోడ్లు నిర్మించడంతో వచ్చే స్థానిక ఎలక్షన్లకు ఆమెని సర్పంచిగా గెలిపించుకోవాలని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉషారాణి మాట్లాడుతూ గ్రామ పంచా యతీలు అభివృద్ధి చేయడంలో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు తోనే సాధ్యపడుతుందని, గత ప్రభుత్వాలు అభివృద్ధిని మరిచి దోచుకోవడానికి ప్రాధాన్యత ఇచ్చారని నేడు కూటమి ప్రభుత్వంతో గ్రామాల అభివృద్ధి అవుతుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్ గోపాల్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కోట్టగిల్లీ సుబ్బారావు, కిల్లు రాధాకృష్ణన్ నాయుడు, దాన్నేటిపలసీ రాము, బి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నూతన జీఎస్టీపై విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-ఎటపాక : ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ఆమోదపరిచిన కొత్త జీఎస్టీ పై గన్నవరం గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రజలకు కొత్త జీఎస్టీ వల్ల జరిగే లాభాల గురించి ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు చేసే మంచి గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్ బాబు, మహిళా పోలీసు పండా లక్ష్మి, పారిశుధ్యం కార్మికులు దుర్గా ప్రసాద్, కృష్ణవరం సెక్రటరీ విజయ్ ,ఏఎన్ఎం పీ లక్ష్మి ఆశ వర్కర్ పూజారి పద్మ టిడిపి సీనియర్ నాయకులు ములిచెట్టి చంద్రశేఖర రావు, టిడిపి నాయకులు ఏసు పాక బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

104 జిల్లా మేనేజర్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-సీతానగరం : 104 వాహనం వైద్య సేవలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని 104 జిల్లా మేనేజర్ ఎస్. కృష్ణ అన్నారు. మండలంలోని వెంకటాపురంగ్రామంలో జరుగుతున్న 104 వైద్య శిబిరాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేసి అక్కడ ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరాతీసారు. పలువివరాలను అడిగి వాహనంలో అన్ని రికార్డులు, మందుల లభ్యతను పరిశీలించారు. వాహనాన్ని తనిఖీ చేసి, పరిస్థితిని పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలందించాలని ప్రజలకు ఎటువంటి మందులు కొరత లేకుండా చూసుకోవాలని అలాగే వాహనాన్ని కండిషన్ ను ఎప్పటికప్పుడు పరిశీలించి ఏదయినా మేజర్ ప్రాబ్లమ్స్ ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలన్నారు. తీసుకుని వచ్చినట్లైతే, వెంటనే అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేస్తానని తెలిపారు. 104సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన తేనెటీగల శిక్షణా తరగతులు

- రెండు బృందాలుగా విభజించి 40 మంది గిరిజనులకు శిక్షణ
- హనీ మిషన్ నోడల్ అధికారి సుబ్రమణ్యం వెల్లడి

విశాలాంధ్ర-చింతపల్లి : మన్య ప్రాంతంలో గిరిజనుల ఆర్థిక అభివృద్ధిని మెరుగుపరిచేందుకు ఆత్మ నిర్భర్ భారత్ పేరిట కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన తేనెటీగల ప్రాసెసింగ్‌పై నిర్వహించిన శిక్షణ తరగతులు దిగ్విజయంగా ముగిశాయి. మన్య ప్రాంతంలో సహజ సిద్ధంగా లభించే తేనె సేకరణ, మార్కెటింగ్ చేసే విషయాలలో ఈ ప్రాంతీయులకు పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడంతో ప్రాసెసింగ్ ప్రక్రియ లో అవరోధాల కారణంగా ఆర్థికంగా నిలదొక్కుకోలేని పరిస్థితులలో హనీ మిషన్ ద్వారా ఈ ప్రాంత గిరిజనులకు దానిపై పూర్తి శిక్షణ, అవగాహన కల్పించి తేనె పెట్టెల ఏర్పాటు, తేనెటీగల పెంపకం, తేనె సేకరణపై 40 మంది గిరిజనులకు శిక్షణ ఇచ్చారు. ఒక్కొక్క బృందంలో 20 మంది సభ్యులు చొప్పున రెండు బృందాలుగా విభజించి ఒక్కొక్క బృందానికి పది రోజులు చొప్పున ఈ శిక్షణ తరగతులు నిర్వహించారు. హనీ మిషన్ నోడల్ అధికారి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ తరగతులలో మన్య ప్రాంతానికి చెందిన 40 మంది గిరిజనులు ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకున్నారు. మొదటి బృందానికి నిర్వహించిన ఈ శిక్షణ తరగతులు శుక్రవారం తోనూ, రెండవ బృందానికి నిర్వహించిన శిక్షణ తరగతులు శనివారంతోనూ ముగిసాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని హనీ మిషన్ నోడల్ అధికారి సుబ్రహ్మణ్యం, మాస్టర్ ట్రైనర్లు రమేష్ కుమార్, ఎల్ ఎన్ రెడ్డి ల నేతృత్వంలో ఈ శిక్షణ తరగతులు దిగ్విజయంగా నిర్వహించబడ్డాయి. ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ (కె.వి.ఐ.సి) ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్న గిరిజనులకు ఒక్కొక్కరికి10 తేనె పెట్టెల చొప్పున ఉచితంగా అందించనున్నారు. వీటి ద్వారా వారు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఏర్పడుతుందని సుబ్రమణ్యం తెలిపారు. అదే క్రమంలో శిక్షణ తీసుకున్న వారితో పాటు మిగిలిన రైతులకు కూడా శిక్షణ ఇప్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం శిక్షణ పొందిన వారు పది తేనె పెట్టెలతో ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని రెట్టింపు చేసుకుంటూ ఆర్థికంగా బలపడాలని, అదే క్రమంలో పదిమందికి పని కల్పించే పారిశ్రామికులుగా ఎదగాలని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ శిక్షణా తరగతులు నిర్వహించేందుకు స్థానిక లంబసింగి ఫార్మర్స్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ వారు అందించిన సహకారం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో లంబసింగి ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ సీఈవో రాజేష్, సభ్యులు కూడా సరోజ (రూతు), ఇందిర, తేనెటీగల పెంపకంపై శిక్షణ పొందుతున్న గిరిజనులు, అధిక సంఖ్యలో ఎఫ్‌పిఓ సభ్యులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

- టిడిపి అరకు పార్లమెంటు కార్యదర్శి మువ్వా శ్రీనివాస్
- టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతిరావు
- ఎటపాకలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌పై ప్రచారం

విశాలాంధ్ర-ఎటపాక : కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రచారం నిర్వహిస్తున్నట్లు టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు ఎటపాక మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ఆదివారం నాడు సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌పై స్వయం సహాయక సంఘాలకు, షాప్‌ల యజమానులకు అవగాహన కల్పించడం కోసం స్థానిక డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ పుల్లయ్య ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి అరకు పార్లమెంటు కార్యదర్శి మువ్వా శ్రీనివాస్, టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతిరావు పాల్గొని మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగే లాభాలను, తద్వారా ప్రజలకు చేకూరే లాభాల గురించి వివరించారు. షాపు యజమానులు కూడా జీఎస్టీ తగ్గిన మేర కొనుగోలుదారులకు లబ్ధి చేకూరేలా వస్తువులు సరఫరా చేయాలని, అలాగే షాపుల వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. సచివాలయ సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ నెల 25 నుండి అక్టోబర్ 19 వరకు 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్'పై ప్రజల్లో అవగాహన, వివిధ రూపాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు సరిహద్దు వెంకన్న, మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్, మండల ఐటీడీపీ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్, యూనిట్ ఇంచార్జ్ పాలడుగు నవీన్, బూత్ ఇన్చార్జి పాటి దామోదర్‌రావు, పంచాయతీ కార్యదర్శి ధనశేఖర్, సచివాలయ సిబ్బంది పలకాల శ్రీకాంత్, కంగాల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జరుగుతున్న దేవీనవరాత్రులు

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని దేవీ శరన్నావరాత్రులు ఘనంగా చేస్తున్నారు. భవానీ భక్తులు, మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహిస్తున్నారు. ఆదివారంనాడు ఏడవ రోజు దేవిని శ్రీమహా సరస్వతీదేవిగా పూజలు చేశారు. దేవీవిగ్రహాల వద్ద, గ్రామాల్లో ఆలయాలవద్ద మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమ పూజలను నిర్వహించారు. మరిపివలసలోని శ్రీసత్య సాయిబాబా మందిరంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి విగ్రహంవద్దదేవీ నవరాత్రుల పూజలను భవానీమాలలు వేసుకున్న భక్తులు, గ్రామంలోని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలను చేస్తున్నారు. అర్చకులు సురేష్ మైలారభట్ల ప్రసాదరావులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహిస్తున్నారు. చినభోగిల ఇందిరా కాలనీలో శ్రీదుర్గాదేవి గుడిలో కమిటీ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలను అర్చకులు పోలీస్ పంతులు, నీలమ్మల ఆధ్వర్యంలో పూజలు చేస్తున్నారు.నేడు సోమవారం అన్నదాన కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అప్పయ్యపేటలో శ్రీరామమందిరంవద్ద దుర్గాదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసి దేవీ నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. అర్చకులు మైలారభట్ల రాజు ఆధ్వర్యంలో పూజలు చేస్తున్నారు. బుడ్డిపేటలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి విగ్రహం వద్ద దేవీ నవరాత్రులు భక్తిశ్రద్ధలతో చేయడంతో పాటు ప్రతిరోజు కుంకుమ అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.సీతానగరం, బుడ్డిపేటలలోఅర్చకులు మైలారభట్ల ప్రసాదరావు, శాస్త్రిలు ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల పూజలు జరుగుతుండగా పెద్ద ఎత్తున భవాని స్వాములు, మాతలు పాల్గొంటున్నారు. సీతానగరం శ్రీవేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో గల శ్రీరాజ్యలక్ష్మి ఆలయంలో కూడా దేవీను శ్రీవిద్యాలక్ష్మిగా ఆదివారం పూజలు చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు, టీటీడీ పారాయణకర్త శ్రీనివాసరావులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దంపతులకు చెలికాని వెంకట గోపాలకృష్ణ భారతిలతోపాటు భక్తులు పాల్గొన్నారు. తామరఖండిలో, గాదెలవలసలలో కూడా దేవీ నవరాత్రులనుభవానీ స్వాములు, భక్తులు భక్తి శ్రద్ధలతో చేస్తున్నారు.

పాడేరు-చోడవరం మార్గం జీప్‌లకు పండగే పండగ

ప్రయాణికుల నుండి అధిక డబ్బులు వసూలు
పోలీసులు ఎన్నిసార్లు హెచ్చరికలు జారీచేసిన మారని వైనం



విశాలాంధ్ర-పాడేరు : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక్కొక్క హామీలను నెరవేరుస్తూ రాష్ట్రంలో స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం పెట్టిన సంగతి పాఠకులకు తెలిసిందే..! దీంతో పురుషులకు బస్సులో ప్రయాణం తలనొప్పిగా మారింది దీంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించడంతో దీన్నే అదునుగా భావించిన పాడేరు నుండి చోడవరం మార్గంలో తిప్పేటటువంటి ప్రైవేట్ జీపుల వాహనాదారులు ప్రయాణికుల నుండి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇదే మార్గంలో తిప్పుతున్న ప్రైవేట్ జీపుల యజమాన్యులకు డ్రైవర్లకు అలాగే జీపు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులకు పోలీసులు హెచ్చరికలు జారీ కూడా చేసి ఉన్నారు అయినా ప్రైవేట్ వాహనా దారుల ప్రవర్తనాలు మారడం లేదు. అలాగే దసరా వేడుకల్లో వారి స్వత స్థలాలకు వెళ్లే ప్రజలకు ఇది భారంగా మారిందని పబ్లిక్‌గా మాట్లాడు కుంటున్న పరిస్థితి లేకపోలేదు. దీన్ని కట్టడి చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తి నట్లుగా వ్యవహ రించడంపై ప్రయినికులు అసహన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రైవేట్ వాహనాల ద్వారా ప్రయాణి కుల నుండి అధిక రెట్లు వసూలు చేస్తున్న వారిపై చట్టపర చర్యలు తీసుకోవాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు చేపడతారో లేదో వేచి చూద్దాం మరి.

దుర్గమ్మ సేవలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ ఇలవేల్పు శ్రీ కోటదుర్గమ్మ తల్లి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రఖ్యాత న్యూరో సర్జన్ డాక్టర్ ఎం సుబ్రహ్మణ్యం, డాక్టర్ కల్పన కోటదుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు స్వాగతం పలికారు. అమ్మవారి చిత్రపటాన్ని స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ కే.చిరంజీవి చేతుల మీదగా అందజేశారు వీరితోపాటు కార్యనిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ వేమకోటి శ్రీనుబాబు తదితరులు ఉన్నారు.

ఘనంగా దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల ఊరేగింపు

- దుర్గాదేవి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి
- చౌడుపల్లి మాజీ సర్పంచ్ కృష్ణ పడాల్

విశాలాంధ్ర-చింతపల్లి : దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని చౌడుపల్లి పంచాయతీ బయలు కించంగి గ్రామంలో భవానీ మాల ధారణ భక్తులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు చౌడుపల్లి మాజీ సర్పంచ్ లు సాగిన క్రిష్ణ పడాల్, అప్పలమ్మ దంపతుల ఆధ్వర్యంలో బయలు కించంగి గ్రామంలో ఆదివారం దుర్గా దేవి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 22 నుండి అక్టోబర్ రెండు వరకు బయలు కించంగి గ్రామంలో దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వివిధ గ్రామాలకు చెందిన దుర్గాదేవి భక్తులు దుర్గా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాకుండా గ్రామంలోని వీధుల్లోనూ, గడప గడపకు భక్తులు ఊరేగింపు నిర్వహించారు..ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి తరలి వచ్చిన భవాని మాల ధారణ భక్తులు శ్రీ శ్రీ శ్రీ దుర్గ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని, కనక దుర్గమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ కోరింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పి టి సి సభ్యుడు అరడా వీరబాబు, లకే వెంకట రమణ, గ్రామ మునసవబు సాగిన వీరన్న పడాల్, గ్రామ పెద్దలు సాగిన అప్పన్నపడాల్, సర్వేయర్ అరడా మురళి కృష్ణ, కోరాబు కొత్తన్న పడాల్, కిముడు సంతోష్, పీతాది పతి గబ్బాడి కిషోర్, వసుపులేటి మత్స్య లింగం,శివ ప్రసాద్, సాగిన సత్యవతి, రాంబాబు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

దుర్గమ్మ సేవలో టిడిపి అగ్ర నాయకులు బాబ్జి

విశాలాంధ్ర-పాలకొండ : శ్రీకాకుళం జిల్లా టిడిపి అగ్ర నాయకుడు పూర్వపు జిల్లా అధ్యక్షుడు చౌదరి బాబ్జి ఆదివారం శ్రీ కోటదుర్గమ్మ తల్లి వారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి చిత్రపటాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు వేమకోటి శ్రీనుబాబు అందించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనములు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు గంట సంతోష్ కుమార్ చంద్రినాయుడు నీలకంతేశ్వర యాదవ్ తదితరులు ఉన్నారు.

కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

ఏపీ టూరిజం డైరెక్టర్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌నాయుడు వెంకటలక్ష్మి దంపతులు

విశాలాంధ్ర-చింతపల్లి : కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఏపీ టూరిజం డైరెక్టర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిల్లు రమేష్ నాయుడు అన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని రంగా సెంటర్ వద్ద కొలువు తీర్చిన కనకదుర్గమ్మ తల్లిని ఆదివారం ఆయన సతీసమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కనకదుర్గమ్మకు ఆయన సతీమణి వెంకటలక్ష్మి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కొలువైన కనకదుర్గమ్మ అమ్మవారిని సతీసమేతంగా దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వనిర్వహించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు పూజారి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పలు ప్రాంత ప్రజలకు శక్తి యాప్‌పై అవగాహన

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం పార్వతీపురం సబ్ డివిజన్ ఎఎస్పీ అంకిత సురాన ఆదేశాల మేరకు పార్వతీపురం శక్తి టీమ్స్, పోలీస్ అధికారులు, సిబ్బంది అదివారం పార్వతీపురంలోని బస్టాండ్లు, బెలగాం పార్వతీపురం టౌన్ రైల్వే స్టేషన్లను బహిరంగ ప్రదేశాలు, మునిసిపల్ పార్కును సందర్శించి అక్కడ ఉన్న ప్రజలకు, మహిళలకు పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఈగిల్ మరియు బాల్య వివాహాలు, జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి శక్తి టీం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోందని తెలియచేస్తూ ప్రతి ఒక్కరూ తన యొక్క మొబైల్ ఫోన్లో శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకుని అందులో ఉండే 11 ఫ్యూచర్స్ పై అవగాహన చేసుకుని ఆవద సమయంలో డయల్ 100/112 కాల్ గురించి అవగాహన సదస్సు నిర్వహిస్తూ ముఖ్యంగా మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మన మహిళల రక్షణ కోసం శక్తి యాప్ %షీఫ్‌ఎష్ట్ర% 13 లాంచ్ చేయడమైనది ప్రతి ఒక్కరు తన యొక్క మొబైల్ ఫోన్లో శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకుని అందులో ఉండే 11 ఫ్యూచర్స్ పై అవగాహన చేసుకుని ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా వినియోగించుకోవాలో తెలియజేస్తూ వారికి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పార్వతీపురం శక్తి టీం ఇంచార్జ్ మరియు ఎఎస్ఐ లెంక శ్రీనివాసరావు(1154), మహిళా కానిస్టేబుల్ ఎన్. పద్మ (492), శక్తి టీం 1 పార్వతీపురం సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో జిఎస్టిపై అవగాహన పెంచాలి

ఎంపీడీవో బాలమురళీకృష్ణ అదేశాలు

విశాలాంధ్ర-కొయ్యూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించిన జీఎస్టీపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఎంపీడీవో బాల మురళీకృష్ణ అన్నారు. కొయ్యూరు మండలంలోని రావాణాపల్లి, బంగారంపేట, అంతాడ గ్రామ సచివాలయాలను ఎంపీడీవో సందర్శించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఆరోగ్యం పై అడిగితెలుసుకున్నారు. సిబ్బంది పనితీరు పై అడిగితెలుసుకున్నారు. ఆయా కార్యాలయాల్లో రికార్డులను తానికి చేశారు.అనంతరం ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల కొన్ని నిత్యావసర వస్తువులు, ఇతర వినియోగ వస్తులపై ప్రజలకు ప్రయోజనకరంగా ఉండే విధంగా తగ్గించిన ధరలపై జీఎస్టి పై సచివాలయం సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అంతాడ గ్రామంలో ఎంపీడీవో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం తగ్గించిన ధరలపై నియంత్రణ జీఎస్టీ పై ఆయా గ్రామాల్లో కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రత్యేక క్యంపెనింగ్ పై సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే గ్రామాల్లో పి.4 అమలు విధానం దీనిపై తక్షణమే సిబ్బంది చెయ్యాల్సిన పనులపై వివరించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ కార్యదర్శి జి. అప్పారావు, బంగారంపేట , గోవింద, అనంతలక్ష్మీ, నదింపాలెం శ్యామ్ కుమార్, రావణాపల్లి ఎస్. రజనీ తో పాటు సర్పంచ్ లు రాజ్ కు మారి, వెంకటలక్ష్మి, రాము తదితరులు పాల్గొన్నారు.

వివక్షతలకు ఎదురొడ్డి విశ్వ నరుడిగా ఎదిగిన కవికోకిల జాషువా

విశాలాంధ్ర-పార్వతీపురం : పేదరికం కులవివక్షతలకు తన కవిత్వంతోఎదురొడ్డి విశ్వ నరుడిగా కవికోకిల గుర్రం జాషువా ఎదిగాడని ప్రముఖ రచయిత కవి గంటేడ గౌరీ నాయుడు అన్నారు. ప్రముఖ సాహితీ సంస్థ స్నేహ కళ సాహితి ఆధ్వర్యంలో పార్వతీపురం వేదాంత పాఠశాలలో ఆదివారం జరిగిన గుర్రంజాషువా జయంతి కార్యక్రమం సినీ గేయ రచయిత తుంబలి శివాజీ అధ్యక్షతన జరిగింది. పట్టణానికి చెందిన కవులు రచయితలు సాహితీ అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భముగా విశ్రాంత ఉపాధ్యాయుడు చుక్క పారినాయుడు జాషువా కవిత్వంలో మాధుర్యాన్ని, అంతస్సుత్రాలను వివరించారు. దేశగతిని తన కవిత్వంలో భిన్నంగా కవితీకరించారని అన్నారు. తాను వివక్షతకు గురైన చోటే సత్కారాలు పొందిన కవిచక్రవర్తిగా నిలిచారని అన్నారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్ గంటేడ గౌరునాయుడు, జాషువా కవితా ప్రస్థానం గురించి వివరించారు. అగ్ర వర్ణాల వారు కవులుగా ప్రసిద్ధి పొందిన ఆనాటి రోజులలో తన కవిత్వంతో అందరినీ అలరించి వారిచేతే సత్కారాలు పొందిన మేటి జాషువా అని ఆయన విశిష్టతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కథారచయిత గంటేడ గౌరునాయుడు, రచయితలు డాక్టర్ వెంకటరావు జి.శాంతి,, బెలగాం భీమేశ్వరరావు, పి అప్పారావు, పక్కి రవీంద్ర, స్వామినాయుడు, తేజోమూర్తుల ప్రకాశరావు, సత్యనారాయణ, వి.శేషగిరి, గాయిత్రినాయుడు, రోహిణీ కుమార్, దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గుచ్చిమిలో దేశతల్లి వారాల పండుగ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని గుచ్చిమి గ్రామంలో ఆదివారం నాడు గ్రామదేవత దేశతల్లి వారాల పండుగను ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో గ్రామస్తులంతా అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. వరి పంటలు ఉభాలు తరువాత పంటల సస్యశ్యామలంగా పండాలని, గ్రామంలో అందరూ ఆరోగ్య వంతంగా ఉండాలని, గ్రామదేవతలను ఆరాధిస్తే మంచి జరుగుతుందని ప్రగాఢ విశ్వాసంతో దేశతల్లి వారాల పండుగను నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామంలో ఏశుభకార్యక్రమం జరిగిన గ్రామ దేవతను ఆరాధించడం అందరికీ అలవాటని తెలిపారు. ప్రకృతి దేవతల వలన గ్రామాల్లో అందరికీ మంచి జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి చీర, పసుపు, కుంకుమ, గాజులు చూపడం జరుగుతుందని, ఆడపిల్లలు అందరూ తప్పనిసరిగా వారాల పండగకు వస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మర్రాపు శ్రీదేవి, ఉప సర్పంచ్ రెడ్డి వెంకట రమణ మూర్తి,ఎంపీటీసీ చెల్లారపు జగదీశ్వరరావు, సహకార సంఘం అధ్యక్షులు, టీడీపీ కీలకనేత బూరాడ చిరంజీవి, టీడీపీ నాయకులు మరిశర్ల సంజీవినాయుడు దాసరి శ్రీనివాసరావు, పకీరు నాయుడు,బి చిన్నంనాయుడు, మర్రాపు సత్యన్నారాయణ, మరిపి గణపతి, స్వామినాయుడు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్దఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు.

వైసిపి డిజిటల్ బుక్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పాలకొండ : ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్ మరియు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆదివారం ఎమ్మెల్సీ స్వగృహములో వైయస్సార్సీపి డిజిటల్ బుక్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ విక్రాంత్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్న కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్ ఓపెన్ చేస్తున్నట్టు తెలిపారు. ప్రజాప్రభుత్వం అంటే సంక్షేమం, అభివృద్ధిని పరిగణలోకి తీసుకోవాలి. కానీ ఏపీలో కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్నారు అని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి అరాచక పాలన సాగుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకే పెద్దపీట ఉంటుంది. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీ అండగా నిలుస్తుంది.ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే స్పష్టం చేయడం జరిగింది అని అన్నారు. ఎవరికి అన్యాయం జరిగినా 'డిజిటల్ బుక్'లో నమోదు చేయాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో ధమాలపాటి వెంకటరమణ కనపాక సూర్య ప్రకాష్ వెలమల మన్మధరావు దుప్పాడ పాపినాయుడు వై.లిల్లీ పుష్పనాదం తిర్లంగి ఉపేంద్ర కుమార్ పొట్నూరు లక్ష్మణరావు వైసిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

కొయ్యూరు దుర్గమ్మ ఆలయం వద్ద భారీ అన్న సంతర్పణ

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు.. విశేష స్పందన

విశాలాంధ్ర-కొయ్యూరు : కొయ్యూరు దుర్గమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను ఆలయ కమిటీ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగానే ఏడవ రోజు అమ్మవారు మహాచండి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మధ్యాహ్నం ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పరిసర గ్రామాల ప్రజలు భక్తుల సౌకర్యార్థం దేవర్ష హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ డి విజయ, డాక్టర్ బి అంజనాయక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు భక్తులు పాల్గొని ఉచిత వైద్య సేవలు పొందడంతో పాటు దుర్గమ్మ ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఎంవివి ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు ఎం చక్రరావు, అనిశెట్టి చిరంజీవి, ఎం.అశోక్, వజ్రపు దేవుడు, అనిశెట్టి నాగేశ్వరరావు, రాజేష్ ధనుష్ సత్తిబాబు బద్రి బూరుగులయ్య తదితర పలువురు పాల్గొన్నారు.

రెండో విడత డిగ్రీ అడ్మిషన్లకు సంప్రదించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం: ఉన్నత విద్యా మండలి ఆదేశాల మేరకు రెండవ విడత డిగ్రీ అడ్మిషన్లకు విద్యార్థులను ఆన్ లైన్ ప్రక్రియలో నమోదు చేస్తున్నట్లు శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు, వైస్ ప్రిన్సిపాల్ బలగ శాంతకుమారిలు తెలిపారు. ఈనెల 26నుండి ఈప్రక్రియ ప్రారంభమైనట్లు తెలిపారు. మొదటి విడతలో డిగ్రీ సీట్లు రానటువంటి విద్యార్థులు, కొత్తగా జాయిన్ కావలసిన విద్యార్థులు ఆన్లైన్లో అడ్మిషన్లకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. తమ కళాశాలలో చేరాలనుకునే విద్యార్థులు నేరుగా కళాశాలకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో విచ్చేస్తే కళాశాల కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు కళాశాల కార్యాలయాన్ని కళాశాల పనివేళల్లో సంప్రదించాలని తెలిపారు. ఉన్నత విద్యా మండలి ఆదేశాల ప్రకారం కళాశాలకు దసరా సెలవులు ఉన్నప్పటికీ అడ్మిషన్ల ప్రక్రియలో విద్యార్థులకు సిబ్బంది అందుబాటులో ఉంటుందన్నారు.

తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

- తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు వస్త్రాలు, కొంత నగదు అందజేత
- పిల్లల భద్రతకు భరోసా కల్పించిన చౌడేపల్లి పంచాయతీ కూటమి నాయకులు

విశాలాంధ్ర-చింతపల్లి : తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మిగిలిన చౌడుపల్లి పంచాయతీ గర్రెల గెడ్డ గ్రామానికి చెందిన ముగ్గురు చిన్నారులకు కూటమి పార్టీలకు చెందిన నాయకులు వస్త్రాలతో పాటు కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు. చౌడుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మధు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులను కోల్పోయిన ముగ్గురు పిల్లలకు మండల ప్రధాన కార్యదర్శి శెట్టి నాగేశ్వరరావు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాగమ నాయుడు, ప్రధాన కార్యదర్శి బాలు, పీసా ఉపాధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ, అప్పలస్వామి, గణపతి, సీతారాంలతో కలసి ఆదివారం సాయంత్రం గర్రెలగెడ్డ గ్రామాన్ని సందర్శించిన కూటమి పార్టీలకు చెందిన నాయకులు తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు వస్త్రాలతో పాటు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీలకు చెందిన నాయకులు మాట్లాడుతూ చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోవడం దురదృష్టకర మన్నారు. వారికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తమవంతుగా ఆ చిన్నారులకు వస్త్రాలు, కొంత నగదును అందించడం జరిగిందన్నారు. ఇదేవిధంగా ఆ పిల్లలకు అవసరమైన విద్యా అవకాశాలను ప్రభుత్వ పరంగా ఉచితంగా కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. పిల్లలకు ప్రభుత్వపరంగా అన్ని అవకాశాలు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.